క్లుప్తంగా

మహా ధర్నాను జయప్రదం చేయండి



ధర్పల్లి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో ఈనెల 19న నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని తపస్(తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) నాయకులు కోరారు. ఈమేరకు కార్యక్రమ వాల్ పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ, మండల అధ్యక్షుడు వెంకటరామ్, ప్రధాన కార్యదర్శి రామానుజాచారి, కార్యదర్శులు శ్రీనివాస్, కళ్యాణి పాల్గొన్నారు.

కుష్టు రోగుల నిర్ధారణ సర్వే



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం వైద్య సిబ్బంది కుష్టురోగుల నిర్ధారణ సర్వే నిర్వహించారు. ఇందల్వాయి పీహెచ్‌సీ (హెచ్‌ఈవో) శంకర్ గ్రామంలో ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఎవరికైనా కుష్టు రోగం ఉందేమోనని విషయాన్ని పరిశీలించాలన్నారు. సర్వే వివరాలను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. ఈనెలాఖరు వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ రేణుక,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ముర్రిపాలు బిడ్డకు ఆరోగ్యకరం



సిరికొండ: ముర్రిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమని ఐసీడీఎస్ ఏసీడీపీవో స్వర్ణ తెలిపారు. మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం గర్భిణులకులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత తల్లి పాలతో పాటు అదనపు ఆహారం అందించాలని సూచించారు. సూపర్‌వైజర్ విజయరాణి, అంగన్‌వాడీ టీచర్ యశోద, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బంజార భాషలో ప్రసారాలు చేయాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలోని బంజారా ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం రేడియో, టెలివిజన్‌లలో బంజారా భాషలో ప్రసారాలు చేయాలని సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. బంజార భాషలో వ్యవసాయ అభివృద్ధి, మూఢ నమ్మకాల నిర్మూలన తదితర అంశాలు ప్రసారాలు చేయాలని కోరారు. ఇందుకు విద్యావంతులైన బంజార యువతకు శిక్షణ ఇవ్వాలని, వారినే వ్యాఖ్యతలుగా నియమించాలని కోరారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ లాల్, సభ్యులు రాజేందర్ పాల్గొన్నారు.

మైనారిటీలకు అండగా కాంగ్రెస్

ఖలీల్‌వాడి: మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో బుధవారం మైనారిటీ జిల్లా కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించలేదన్నారు. రాబోయ్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మైనారిటీలు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లాలోని మైనారిటీ మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు.

ఫ్లెక్సీపై వివాదం..

మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఇర్ఫాన్ ఆలీ, రాష్ట్ర మైనార్టీ లీడర్ జావిద్ అక్రం మధ్య ఫ్లెక్సీలో ఫోటోపై వివాదం నెలకొంది. వెంటనే నేతలు ఇద్దరిని సముదాయించారు.

చర్యలు తీసుకోవాలి

నవీపేట: మండల కేంద్రంలోని సంత ప్రాంగణంలో యథేచ్ఛగా నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బీజేపీ నాయకులు పిల్లి శ్రీకాంత్, రాము, బాల గంగాధర్‌రెడ్డి, గణేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

తరచుగా బ్రేక్‌డౌన్

- ముబారక్‌నగర్ సబ్‌స్టేషన్‌లో..
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో వినియోగదారులు



ముబారక్‌నగర్‌లోని సబ్‌స్టేషన్

నిజామాబాద్‌నాగారం: నగరంలోని డీ–సెక్షన్ ముబారక్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. ప్రతినిత్యం పలుమార్లు ట్రిప్ అవుతుండటంతో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. కొన్ని నెలలుగా ఇదే తంతు కొనసాగుతుండటంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు.

గంట.. గంటకు ట్రిప్..

ముబారక్‌సబ్‌స్టేషన్ పరిధిలో ఆర్టీసీకాలనీ, ముబారక్‌నగర్, పెద్దమ్మతల్లీరోడ్, వీవీనగర్, శ్రీనగర్ తదితర కాలనీలకు విద్యుత్ సరఫరా అవుతుంది. ముఖ్యంగా ఆర్టీసీ కాలనీ, ముబారక్‌నగర్ ప్రాంతాల్లో తరచుగా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. గంట గంటకు ట్రిప్ అవుతుండడంతో కరెంట్ పోతుంది. పగలు, రాత్రి అని తేడా లేకుండా ట్రిప్ అవుతుంది. దీంతో వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. లైన్‌మెన్‌లకు, అధికారులకు సమస్యను విన్నవించినా, పరిష్కారం చూపడం లేదని వినియోగదారులు మండిపడుతున్నారు. తరచుగా ట్రిప్ కావడంతో ఎలక్ట్రానిక్ పరికరాలు చెడిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. సబ్‌స్టేషన్‌లో జెఎల్‌ఎమ్, ఏఎల్‌ఎమ్, లైన్‌మన్, లైన్‌ఇన్‌స్పెక్టర్, ఎస్‌ఎల్‌ఐ, ఫోర్‌మెన్, సబ్ ఇంజనీర్, ఏఈ ఉంటారు. ఇంత మంది సిబ్బంది ఉన్నా, నెలల తరబడి ఉన్న సమస్యను పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఖిల్లా రామాలయంలో సర్వే



ఖిల్లా రామాలయం వద్ద కొలతలు తీసుకుంటున్న స్థపతులు, ఇంజనీర్లు



డిచ్‌పల్లి శివారులోని హైవే వద్ద ఏర్పాటు చేయనున్న స్వాగత తోరణం నమూనా

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ఖిల్లా రామాలయంలో బుధవారం శిఖర నిర్మాణం కోసం స్థపతులు, ఇంజనీర్లు సర్వే చేసి, కొలతలు తీసుకున్నారు. ఎమ్మెల్సీకవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయశాఖకు సంబంధించిన స్థపతులు, ఆర్కిటెక్ట్ ఇంజనీర్లు ఖిల్లా రామాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగ వారు ఆలయంతోపాటు, ఆలయం మెట్ల ప్రారంభం వద్ద ఉన్న మకరతోరణం కొలతలు తీసుకున్నారు. 44వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్‌పూర్ గేట్ వద్ద కూడలిలో డిచ్‌పల్లి ఖిల్లా రామాలయ మకరతోరణం ఏర్పాటు చేయనున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కవిత, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పారదర్శకంగా సేవలందిస్తా





సాయి ఆలయంలో పూజలు చేస్తున్న సంజీవ్‌రెడ్డి దంపతులు.. బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

- ఉద్యమకారుడికి గుర్తింపునివ్వడం సంతోషం
- నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రతిఒక్కరికి పారదర్శకంగా సేవలందిస్తానని, వచ్చే ఎన్నికల్లో పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా నిర్వర్తిస్తానని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి పేర్కొన్నారు. నుడా చైర్మన్‌గా ప్రకటించిన తర్వాత మొదటిసారి జిల్లాకు విచ్చేసిన సంజీవ్‌రెడ్డికి బుధవారం మాధవనగర్ వద్ద నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారుడికి గుర్తింపునివ్వడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయం నుంచి బోర్గాం(పి)లోని తన నివాసం వరకు భారీ బైక్, కార్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అభిలాష్, మొచ్చ శ్రీనివాస్, మధుకర్ రావు, అన్నం సాయిలు, శ్రీనివాస్‌రావు, ఉమాపతి, మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రతాప్, సంగ్యానాయక్, రాజాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలి



ధర్నాచౌక్‌లో సమ్మె చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్‌ఎంలు

ఖలీల్‌వాడి: ఏళ్ల సంవత్సరాలుగా గ్రామాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సెకండ్ ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పేర్కొన్నారు. ఈమేరకు ఆమె యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో సమ్మె నిర్వహించారు. నూర్జహాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రతినిధులు పుష్ప, కవిత, ధన, స్వర్ణ, సరోజ, లలిత, విక్టోరియా, సుశీల, ఇంద్ర లక్ష్మీ, గంగామణి, విజయ, రేణుక, జ్యోతి, అనురాధ పాల్గొన్నారు.

సంక్షిప్తం

పశువులకు టీకాలు



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు సంవర్ధక అధికారి బాబురావు బుధవారం వేశారు. సర్పంచ్ పల్లె బాలమణి మల్లేష్, ఎంపీటీసీ లింగం, భీమన్న, గోవర్ధన్, ప్రవీణ్, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



సిరికొండ: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు బుధవారం టై, బెల్టులను గ్రామానికి చెందిన దాత ముత్యం కృష్ణప్రసాద్, తన కుమారుడు స్వర్గీయ సాత్విక్ జ్ఞాపకార్థం విరాళంగా అందజేశారు.ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు.

బహుమతుల ప్రదానం



నిజామాబాద్‌నాగారం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల క్రీడాపోటీలు నిర్వహించారు. మంగళవారం రాత్రి నగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో విజేతలకు జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు బహుమతులు అందజేశారు.

నిధుల ప్రొసీడింగ్ కాపీల అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కంఠేశ్వర్ పట్టణ గౌడ సంఘం స్థలంలో గౌడ కల్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్సీ కవిత తన నిధుల నుంచి రూ.50 లక్షలు కేటాయించారు. ఈసందర్భంగా పట్టణ గౌడ సంఘం సభ్యులకు బుధవారం ఎమ్మెల్సీ నిధుల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, గౌడ సంఘ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్సీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మాజీ ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీజీ గౌడ్ బుధవారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కేసీఆర్‌ను ఆయన సన్మానించి, తన మనువడి వివాహానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్ ఉన్నారు.

హెల్త్ సెంటర్ తనిఖీ



తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లోని హెల్త్ సెంటర్‌ను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. హెల్త్‌సెంటర్‌కు వచ్చే విద్యార్థులకు అవసరమైన టాబ్లెట్స్, ఇతర మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఏఎన్‌ఎం సుజాతను ఆదేశించారు. హెల్త్‌సెంటర్ పరిసరాలతో పాటు గదులు, బెడ్స్ ను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక రోగ నిర్ధారణ యంత్రాలను వినియోగించాలని, వాటిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యసిబ్బందికి సూచించారు.

చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలి



ఖలీల్‌వాడి: జిల్లాలో మూతపడిన రెండు చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఫ్యాక్టరీలను తెరిపించాలనే డిమాండ్‌పై నేడు చెరుకు ఉత్పత్తిదారుల సంఘం, అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు నాగయ్య, కృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శి చిన్నయ్య, దుర్గాప్రసాద్ గౌడ్, గంగ సాయిలు పాల్గొన్నారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి



ఖలీల్‌వాడి: ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న పార్టీ నాయకులపై పోలీసులు నమోదుచేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు ఆర్డీవో కార్యాలయం నుంచి ఏసీపీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, అధికారులకు వినతి పత్రం అందజేశారు. నాయకులు పెద్ది సూరి, సుజాత, మహేష్, రాములు, కృష్ణ ,అబ్దుల్, మునీర్ హైమద్, నరసయ్య పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికావు

తెయూ(డిచ్‌పల్లి): విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ విమర్శించారు. తెలంగాణ యూనివర్సిటీలో బుధవారం ఆయన మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రామకృష్ణలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. నాయకులు శ్రీకాంత్, నవీన్, కార్యదర్శి సూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి



సుభాష్‌నగర్: దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయికి జిల్లా బీజేపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ సహా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యెండల మాట్లాడుతూ.. వాజ్‌పేయి దేశానికి చేసిన విశేష సేవలకుగాను భారత ప్రభుత్వం 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందన్నారు. డిసెంబర్ 25న ఆయన పుట్టిన రోజును కేంద్ర ప్రభుత్వం సుపరిపాలనా దినోత్సవంగా నిర్వహిస్తుందని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు బీజేపీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్పొరేటర్లు, మోర్చా నాయకులు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, స్వామి యాదవ్, నారాయణ యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, కోడూరు నాగరాజు, ఇప్పకాయల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

‘కల్లెడ సర్పంచ్’కు బిల్లులు ఇవ్వాలి

ఖలీల్‌వాడి: కల్లెడ సస్పెండ్ సర్పంచ్ లావణ్య గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి వేధింపులు ఆపాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. ఈమేకు బుధవారం వారు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అంజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కలెక్టర్ స్పందించి, కల్లెడ సర్పంచ్ లావణ్య గ్రామ అభివృద్ధి పనుల కోసం వెచ్చించిన రూ.19లక్షలు ఇప్పించాలన్నారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ప్రభాకర్, దేవరాం, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్, వినోద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్, టీడీపీ నాయకులు సత్యనారయణ, ఫిరోజ్, లావణ్య కుటుంబసభ్యులు ఉన్నారు.

విశాలమైన బుద్ధి కలిగిఉండాలి

నిజామాబాద్ సిటీ: ప్రతిఒక్కరూ విశాలమైన బుద్ధి కలిగి ఉండాలని, అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని బ్రహ్మకుమారీ కృష్ణవేణి దీదీ అన్నారు. నగరంలోని నాందేవ్‌వాడ బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విద్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతిఒక్కరూ సేవ గుణం అలవర్చుకోవాలన్నారు. అలాగే జిల్లాలో బ్రహ్మకుమారీల పర్యటన ముగిసిందన్నారు. కార్యక్రమంలో దీదీలు సునీత, లక్ష్మీభాయి, సుప్రియ, యోగినీ, పుష్ప, రష్మిక, రూపా, బిందు, నర్సింగ్‌రావు, భద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మకుమారీ సెంటర్‌లో బాబా సందేశాన్ని వినిపిస్తున్న బ్రహ్మకుమారీలు

కేజీబీవీని వెంటనే సొంత భవనంలోకి మార్చాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ మండలానికి మంజూరైన కేజీబీవీ అద్దె భవనంలో కొనసాగుతోందని, దానిని సొంత భవనంలోకి మార్చాలని ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి చంద్రపు సాయాగౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎంపీడీవోకు బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. మండల కార్యదర్శి దండు గంగమల్లు, నాయకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	74,600
22 క్యారెట్స్	56,547	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	50	70	గాజరుగడ్డ	30	50
బెండకాయ	25	40	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	35	60	దోసకాయ	20	30
దొండకాయ	35	60	ఆలుగడ్డ	17	30
జిర్నినుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	40
వంకాయ	30	50	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	45	60
మెంతికూర	35	50	చామగడ్డ	35	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	35	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 భోళాశంకర్(తెలుగు)- 10.20 1.20,4.30,7.35 , 10.40
- స్క్రీన్-2 గదర్-2(హిందీ)-10.00,1.10,7.20 ఓఎంజీ-2(హిందీ)-4.20 10.30
- స్క్రీన్-3 జైలర్(తెలుగు)- 1.10, 4.20,7.30, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 గదర్-2(హిందీ) -11.15 రాఖీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ(హిందీ)-2.50 భోళాశంకర్(తెలుగు)- 6.25 9.45
- స్క్రీన్-2 జైలర్(తెలుగు)-11.45,3.10,6.35 10.00
- స్క్రీన్-3 గదర్-2(హిందీ)- 12.15,6.45, 10.20 - బ్రో(తెలుగు)-3.50
- స్క్రీన్-4 ఓఎంజీ-2(హిందీ)-12.05, 3.40, 10.15 ఉస్తాద్(తెలుగు)7.00

- దేవి బ్రో (తెలుగు)
- నటరాజ్ గదర్-2(హిందీ)
- లలితామహల్ భోళా శంకర్(తెలుగు)
- విజయ్ జైలర్(తెలుగు)